# కె. చిరంజీవి గారి రేడియో నాటికలు - ఒక పరిశీలన

(A CRITICAL STUDY ON K. CHIRANJEEVI'S RADIO PLAYS)


పరిశోధన :

ఘనపురం దేవేందర్

పర్యవేక్షణ :

ఆచార్య బేతవోలు రామబ్రహ్మం


పొట్టి శ్రీరాములు

తెలుగు విశ్వవిద్యాలయానికి

ఎం.ఫిల్., పట్టం కోసం సమర్పించిన

లఘుసిద్ధాంత వ్యాసం


సాహిత్య పీఠం

రాజమండ్రి ప్రాంగణం

జనవరి 1997

# కాలయంత్రం :

చిన్నతనంలోనే పోలియోవచ్చి కాళ్ళు చచ్చుబడి పోయినా, దిగాలు పడకుండా విశ్వం ధైర్యంగా, దృఢమైన మనోనిబ్బరంతో జీవితాన్ని సాగిస్తూ సైంటిస్ట్‌గా ఎదుగుతాడు. అద్భుతమైన ప్రయోగాలతో ఎన్నో కొత్త అంశాలను వెలుగులోకి తెస్తాడు. ఆయన

సృష్టించిన అద్భుత యంత్రం 'కాలయంత్రం'. కాలయంత్రం ద్వారా వర్తమానం నుండి గతంలోకీ, భవిష్యత్తులోకి ప్రయాణం చేసి అప్పటి స్థితిగతులను అనుభూతిలోకి తెచ్చుకొనవచ్చు.

కుమార్, కృష్ణవేణి ఇద్దరు కాబోయే భార్యాభర్తలు. ప్రేమికులుగా వుండి పెళ్ళి చేసుకోబోతున్న ఉత్సాహపరులు. కుమార్ మిత్రుడు సైంటిస్ట్ విశ్వం. కుమార్, కృష్ణవేణిలు తమ వివాహానికి విశ్వంని ఆహ్వానించేందుకు అతనింటికి వెళతారు. అక్కడి వాతావరణం చూసి చాలా ఆశ్చర్యపోతుంది కృష్ణవేణి. అక్కడ 'టుంబు' అనే మరమనిషిని చూసి విస్తుపోతుంది.

విశ్వం తన ఇన్వెన్షన్స్ గురించి తెలియజేస్తూ కాలయంత్రం గురించి చెబుతాడు. మొదట ఆ యంత్రం పట్ల ఆకర్షితురాలైన కృష్ణవేణి, ఆ యంత్రం చేసే శబ్దం వినలేక అందులో ప్రయాణించనంటుంది. తను ముద్దుగా 'డాలీకుట్టి' అని పిలుచుకునే కృష్ణవేణి కాలయంత్రంలో ప్రయాణించనని అనడంతో కుమార్

అందులో ప్రయాణానికి విముఖుడవుతాడు. చివరకు కృష్ణవేణి, విశ్వంలు నచ్చచెప్పడంతో విశ్వంతో పాటు కాలయంత్రంలో ప్రయాణానికి సిద్ధపడతాడు కుమార్. కృష్ణవేణి వారి రాక కోసం ఎదురుచూస్తూ వుంటుంది.

కుమార్ కోరిక ప్రకారం భవిష్యత్తులోకి వెళ్ళడానికి కాలయంత్రాన్ని ఫీడ్ చేస్తారు. భవిష్యత్తు గురించి ఎక్సైటెడ్‌గా ఫీలవుతున్న కుమార్ తన భవిష్యత్తును చూసి కంగు తింటాడు.

తాగుబోతుగా మారి అప్పులు చేసి, చివరకు అప్పులు తీర్చుకునేందుకు తన 'కన్ను'ను యాభైవేల రూపాయలకు అమ్ముకుంటాడు. తన ఇంట్లో తన పరిస్థితి ఎలావుందో తెలుసుకోవాలని కుమార్ కోరడంతో విశ్వం అలాగే ఫీడ్ చేస్తాడు. ఇంట్లో అతని పరిస్థితి మరీ హీనంగా వుంటుంది. తనకెంతో ప్రియమైన సుకుమారి 'బాలకుట్టి' 'రుబ్బురోలు'లా లావుగా తయారవుతుంది. అచ్చు తన పోలికలే గల

కూతురుంటుంది. బాలకుట్టి డ్రాగ్‌రేసులకు అలవాటు పడిపోతుంది. తన కూతురు తల్లిదండ్రులను అమ్మ, నాన్న అనకుండా తల్లిని మిసెస్ కృష్ణవేణి అని, తండ్రిని మిస్టర్ లక్ష్మణ కుమారుడని పిలుస్తుంది. ఒక కన్నును అమ్ముకున్నాడు కాబట్టి కృష్ణవేణి తన భర్తను 'ఏకాక్షి గాడు' అని పిలుస్తుంది.

వారు ఇంట్లో వంట చెయ్యడం మానేసి ఐదు సంవత్సరాలు అవుతుంది. భోజనం హోటల్ నుంచి తెప్పించుకుని తింటారు. అదీ ఎవరిది వాళ్ళే. కుమార్ కొడుకు 'చాకూ మహారాజ్' బాలనేరస్థుల జైల్లో వుంటాడు. మరో పుత్రరత్నం వినయ్. వీడు అనవసరంగా డబ్బులు తగలేస్తుంటాడు. అతని ప్రియురాలు మిస్ శిరీష. ఆమె పెళ్లికి ముందే ట్రయల్ మారేజికి విడాకులిచ్చేస్తుంది. కుమార్ తల్లిని వృద్ధశరణాలయంలో వుంచుతారు.

ఉమెన్స్‌లిబ్ అధ్యక్షురాలి విషయంపై

చెడుగా పత్రికల్లో వ్రాసినందుకు కుమార్ ని
కృష్ణవేణి 'నారీద్వేషి'గా ద్వేషిస్తుంది. కృష్ణవేణిని
కుమార్ 'పురుషద్వేషి'గా తిడుతాడు. వారి
మధ్య ఇంట్లోవున్న వస్తువులను విసురుకుంటూ
భీకర యుద్ధం జరుగుతుంది.

ఈ దృశ్యాలను, పరిస్థితిని చూడలేక
తిరిగి వర్తమానానికి వెళ్ళిపోదామంటాడు కుమార్.
ఇక తాను కృష్ణవేణిని పెళ్ళిచేసుకోనంటాడు కుమార్.
'అప్పుడు విశ్వం "కృష్ణవేణిని పెళ్ళిచేసుకోకపోతే
ఇంతకుముందు ఆమెను ముద్దుగా 'చాంకుట్టి' అని
పిలిచినట్లు ఇకపై పిలవవద్దు" అని షరతు పెడతాడు.
ఇంకా 'భవిష్యత్తును మనం ఎలా నిర్ణయించుకుంటే
అలా వుంటుందని హితబోధ చెప్తాడు. అయినా
కుమార్ తన నిర్ణయాన్ని మార్చుకోనంటాడు. ఇద్దరూ
వర్తమానంలోకి వచ్చేస్తారు.

కాలయంత్రం నుండి బయటకు రాగానే
విశ్వం కృష్ణవేణితో 'కుమార్ నిన్ను పెళ్ళి

చేసుకోండటా!" అని చెబుతాడు. అప్పుడు కృష్ణవేణి తన జీవితం వ్యర్థమని, ఈ పాడు బ్రతుకు వద్దని, చచ్చిపోతానని ఏడుస్తుంది. ఆ బాధను చూడలేక చలించిపోయిన కుమార్ 'దాలకుట్టి' అని ప్రేమగా పిలుస్తాడు. షరతు విధించిన విశ్వం కుమార్‌తో 'పైసా కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకోవాలంటాడు'. సరేనంటాడు కుమార్. కథ ముగుస్తుంది.

ప్రేమించుకున్న రెండు మనసులు, భవిష్యత్తులో తమ మధ్య ఏదో ప్రళయం ముంచుకొస్తుందని తెలిసి, దానికి భయపడి దూరం కారన్న విషయం ఈ నాటకం ద్వారా తెలియజేస్తాడు రచయిత. రాబోయే కాలంలో మానవజీవన గతి ఏవిధంగా పరిణతి చెందనున్నదో కూడా చాలా చక్కగా వివరించారు రచయిత. ఈ సృష్టిలో ఏదీ అసాధ్యం కాదని, దేన్నయినా సాధ్యం చేసుకునే శక్తి మన చేతుల్లోనే వుందని, సరైన మార్గంలో ప్రయాణిస్తే ఆనందమయమైన జీవితం సొంతమవుతుందని 'విశ్వం' పాత్రద్వారా చక్కగా చెప్పగలిగారు కె. చిరంజీవి గారు.